RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 300 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

ఆదివారం 7 జూలై 2024





## విభజన అంశాల పరిష్కారమే లక్ష్యంగా.

# రెండు కమిటీలు



### మంత్రులు, అధికారులతో రెండు కమిటీలు

### ఐదు గ్రామాలు వెనక్కి.. చంద్రబాబు సుముఖత

### డ్రగ్స్‌పై ఉమ్మడి పోరు కొనసాగిద్దాం

- ఉమ్మడి భవనాలన్నీ మాకే: రేవంత్ స్పష్టం
- ఏపీ భవన్ నిర్మించుకునేందుకు అనుమతి
- నిర్ణీత సమయంలో సమస్యల పరిష్కారం
- న్యాయపర చిక్కులు తలెత్తకుండా చూద్దాం
- ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు
- 9, 10 షెడ్యూల్‌లో అంశాలను పరిష్కరించుకుందాం
- వీడని చిక్కుముడులను సమన్వయంతో విప్పుదాం
- విభజన సమస్యలపై 10 అంశాల అజెండాతో సీఎంల భేటీ
- గంటన్నరకు పైగా సాగిన సీఎంల భేటీ
- తదుపరి సమావేశం ఏపీలో...

**హైదరాబాద్, జూలై 06, ఆంధ్ర ప్రగతి :** విభజన అంశాల వివాదాల పరిష్కారమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక సమావేశం ముగిసింది. సుమారు రెండు గంటలపాటు ముఖ్యమంత్రుల చర్చలు సాగాయి. ఈ భేటీలో ఏపీ నుంచి సీఎం చంద్రబాబు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

షెడ్యూల్ 10లోని అంశాలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై అధికారుల సూచనలు తీసుకున్న సీఎంలు, న్యాయపరమైన చిక్కుల గురించి కూడా చర్చలు జరిపారు. చర్చలతో సమస్యలు పరిష్కరించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. నిర్ణీత వ్యవధిలో సమస్యలు పరిష్కరించుకోవాలని ఇరు రాష్ట్రాల సీఎంలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. ప్రజాభవన్‌లో తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ ముగిసిన తర్వాత సమావేశానికి సంబంధించిన వివరాలను తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏపీ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

మిగతా 2లో

## ఈ నెల 22 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

జూలై 22 నుంచి
ఆగస్టు 12 వరకు పార్లమెంటు
సమావేశాలు
జూలై 23న కేంద్ర బడ్జెట్
ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న
నిర్మలా సీతారామన్

2లో

## పార్లమెంటుకు జగన్.? అసెంబ్లీకి విజయమ్మ.!



2లో

## వ్యర్థాలను వినియోగించే ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలి

### -గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయండి.

-సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రదర్శన పరిశీలించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.




2లో

## చంద్రబాబు పై ఉన్న కేసులు అన్నీ

# సీబీఐకి అప్పగించండి..!

### -హైకోర్టులో పిల్ వేసిన స్వర్ణాంధ్ర పత్రిక ఎడిటర్ బాల గంగాధర్ తిలక్.



స్కిల్ డెవలప్‌మెంట్ సహా నేతలపై కేసులన్నీ సీబీఐ, ఈడీలకు అప్పగించాలని కోరిన వైనం

ఫలితాల రోజునుంచే అధికారులు కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ

నిష్పాక్షిక, పాదర్శకమైన దర్యాప్తు కోసం కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలంటూ పిటిషన్

## ఏపీలో చంద్రబాబుకు షర్మిల కొమ్ము కాశారా..?



4లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వ్యర్థాలను వినియోగించే ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలి

## -గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయండి.

### -సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రదర్శన పరిశీలించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.



అమరావతి **ఆంధ్ర ప్రగతి** జూలై 6: వినియోగించుకోవడంలో శాస్త్రీయ విధానాలను పాటిస్తే వ్యర్థం నుంచి కూడా సరికొత్త సంపద సృష్టి చేయవచ్చనీ, ఘన, ద్రవ వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి దానిని పునర్వినియోగం చేస్తే పారిశుధ్య సమస్యను అధిగమిచవచ్చని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చెప్పారు. గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాలిన విధానాలు, వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చు అనే అంశాలపై సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ (ఎస్.ఎల్.ఆర్.ఎం.) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టూ గోల్డ్ పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఎస్.ఎల్.ఆర్.ఎం. ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.శ్రీనివాసన్, శాసనమండలి సభ్యులు పి.హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాసన్ పర్యావరణహితంగా వ్యర్థాల నిర్వహణకు చేపట్టాల్సిన విధానాలను తెలియచేశారు. చెట్ల నుంచే రాలే ఆకులను, కొమ్మలను, పొడి చెత్తను ఊడ్చిన తరవాత తగులపెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం జరుగుతోందనీ, వాటిని కంపోస్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగపడుతుందనీ, ఈ విషయంలో స్థానిక సంస్థలు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఇబ్రహీంపట్నం సమీపంలోని జూపూడిలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, అనంతరం అక్కడ చేపట్టిన మొక్కల పెంపకాన్ని వివరించారు. వ్యర్థాల నిర్వహణ ద్వారా వచ్చే వర్మీ కాస్ట్ కు మార్కెట్లో డిమాండ్ ఉందని దీనిపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. భూమికి సేంద్రీయ పదార్థాలు, పోషకాలు జోడించడంలో వర్మీ కాస్ట్ పాత్ర కీలకమని ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారన్నారు. రీ సైకిల్ కాని వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించకుండా చూడాలని కోరారు.

### అందరి భాగస్వామ్యంతో వర్క్ షాప్

ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ "స్థానిక సంస్థలకు వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ ఒక సవాల్ గా మారుతోందనీ, శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవ వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో అనుభవం ఉన్న నిపుణులతో ఒక వర్క్ షాప్ నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేశారు. ఈ వర్క్ షాపులో పంచాయతీరాజ్ ప్రతినిధులతోపాటు, వివిధ వర్గాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేయాలని శ్రీ పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ విధమైన వర్క్ షాపులు నిర్వహించడం ద్వారా వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరిగి చెత్త నుంచి సంపద సృష్టించే మార్గాలు పెరుగుతాయన్నారు. ఉపాధి అవకాశాలు వస్తాయనీ, పర్యావరణానికీ మేలు కలుగుతుందన్నారు.



# రెండు కమిటీలు

(మొదటి పేజీ తరువాయి)

ఇవాళ తెలుగు ప్రజలు హర్షించే మంచిరోజని మంత్రి అనగాని అన్నారు. పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించామని, రెండు రాష్ట్రాల ప్రజల భావోద్వేగాలు గుర్తించి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణకు రెండు రాష్ట్రాలు కలిసి పనిచేస్తాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణకు అదనపు డీజీ స్థాయి అధికారిని నియమిస్తామన్నారు.విభజన సమస్యలకు పరిష్కార మార్గాలను కమిటీల ద్వారా అన్వేషిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సమావేశంలో అనేక అంశాలపై లోతుగా చర్చలు జరిగాయని, పదేళ్లుగా పరిష్కారం కాని అనేక అంశాలపై చర్చించామన్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించామని అన్నారు. సమస్యల పరిష్కార మార్గాలపై వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని, ఉన్నతస్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కమిటీలో సీఎస్, ముగ్గురు సభ్యులు ఉంటారని వెల్లడించారు.

కమిటీ ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు. కమిటీ పరిష్కరించలేని సమస్యలపై మంత్రులతో కమిటీ వేస్తామని అన్నారు. మంత్రుల కమిటీ కూడా పరిష్కరించకుంటే సీఎంల స్థాయిలో భేటీలు ఉంటాయని తెలిపారు. కమిటీలు అనేక పెండింగ్ అంశాలపై చర్చిస్తాయని పేర్కొన్నారు. అన్ని సమస్యలనూ ఒక్కొక్కటిగా చర్చిస్తామని స్పష్టం చేశారు.డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యాంటీ నార్కొటిక్స్ డ్రైవ్ తీసుకున్నామన్న భట్టి, సైబర్ క్రైమ్స్ అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్స్‌పై కలిసి పనిచేయాలని నిర్ణయించామన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ అరికట్టేందుకు రెండు రాష్ట్రాలు కలిసి పనిచేస్తాయని వెల్లడించారు.

# పార్లమెంటుకు జగన్.? అసెంబ్లీకి విజయమ్మ.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 06: ఏపీ మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి పార్లమెంటు కు వెళ్ళబోతున్నారు. పార్లమెంట్ కు వెళ్ళడానికి సంబంధించి ఆసక్తి చూపిస్తున్నారు లాంటి చర్చ పార్టీలో జరుగుతున్నట్లుగా మనకి అత్యంత విశ్వసనీయంగా సమాచారం అందుతోంది.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన అసెంబ్లీకి వెళ్ళలేరు. ఈ నేపథ్యంలో ఇంకా ఆయన శాసన సభకు వెళ్ళే పరిస్థితి ఉండదు కాబట్టి.. ఈ నేపథ్యంలో ఆయన పార్లమెంట్ లో ఉంటే పార్టీ పరంగా బాగుంటుంది.. పార్లమెంట్ వేదికగా ఆయన ఒక పార్టీ అధ్యక్షుడిగా పార్లమెంట్ కి వెళ్ళడం బాగుంటుంది.. ఇండియా కూటమి కూడా కేంద్రంలో బలంగా ఉన్న నేపథ్యంలో పార్లమెంట్లో పార్టీ అధ్యక్షుడిగా జగన్ మోహన్ రెడ్డి ఎంపీ గా ఉంటే బాగుంటుంది.. ఇలాంటి సూచన ఆయనకు కొంతమంది చేసినట్లుగా సమాచారం.. ఈ నేపథ్యంలోనే జగన్ మోహన్ రెడ్డి పులివెందులో అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేసి పార్లమెంటుకు పోటీ చేస్తారు.. పార్లమెంట్ కి జగన్ మోహన్ రెడ్డి గారు పోటీ చేయడానికి సంబంధించి ఆయనకు అనుకూలంగా వైఎస్ అవినాష్ రెడ్డి గారు రాజీనామా చేస్తారు అంటూ ప్రచారం జరుగుతోంది.

వైఎస్ అవినాష్ రెడ్డి రాజీనామా చేస్తే ఆ స్థానం నుంచి జగన్ మోహన్ రెడ్డి అక్కడి నుంచి పోటీ చేసి చేసి విజయం సాధించి పార్లమెంట్ కి వెళ్ళాలనే ఆలోచనలు చేస్తున్నట్లుగా సమాచారం.. దీనికి సంబంధించిన చర్చ అయితే పార్టీలో కొంతమంది ముఖ్యుల దగ్గర జరుగుతోంది..ఈ చర్చ వాస్తవ రూపం దాలుస్తుందా లేదా అనేది చూడాల్సిన అవసరం ఉంటుంది.. పులివెందుల అసెంబ్లీ స్థానానికి ఆయన రాజీనామా చేసిన పరిస్థితిలో%ా% పులివెందుల నుంచి వైఎస్ విజయమ్మ గారిని బరిలో దింపాలి అనేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆలోచన%ా %పులివెందుల అసెంబ్లీ కడప పార్లమెంట్ స్థలానికి సంబంధించి తల్లి కొడుకులు ఇద్దరు బరిలో దిగబోతున్నారు.. దీని ద్వారా పార్టీకి సంబంధించి మరొక ఆరు నెలల పాటు ఎలక్షన్ ఎలక్షన్ కి సంబంధించిన యాక్టివిటీ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ పార్లమెంట్ కి వెళ్ళడానికి సంబంధించిన అవకాశం..వీటన్నిటి చర్చ నేపథ్యంలో పార్టీ కూడా మరోసారి యాక్టివ్ అవుతుంది.. విజయమ్మను అసెంబ్లీకి పంపించడం అసెంబ్లీకి పోటీ చేయించడం ద్వారా.. తాను పార్లమెంట్ కి పోటీ చేయడం ద్వారా కుటుంబాన్ని కూడా ఒక యూనిట్ చేసినట్టు అవుతుంది%ా% అవినాష్ రెడ్డి పైన ఆరోపణలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతానికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఆయన్ని పక్కన పెట్టి వీళ్ళిద్దరూ తల్లి కొడుకులు ఇద్దరు పార్లమెంట్ కి అసెంబ్లీకి వెళ్తే బాగుంటుంది.. ఇలాంటి సూచన చేస్తున్నారు.. కేంద్రంలో ఇప్పుడు అఖిలేష్ యాదవ్ చాలా ఆక్టివ్ గా ఉన్నారు. రాహుల్ గాంధీ చాలా యాక్టివ్ గా ఉన్నారు.. ఇతర పార్టీలకు సంబంధించిన పార్టీలకు సంబంధించిన నాయకులు చాలా మంది పార్లమెంట్ లో చాలా యాక్టివ్ గా ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డికి కూడా వాళ్ళ సరసన పార్లమెంట్ లో ఉండడానికి సంబంధించిన ఆస్కారం ఉంటుంది .. నేషనల్ పాలిటిక్స్ లో యాక్టివ్ గా ఉండడానికి సంబంధించిన అవకాశం ఉంటుంది.. పార్టీకి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ జాతీయ స్థాయిలో ఇతర పార్టీలకు సంబంధించిన మద్దతుని అటెన్షన్ ని డ్రా చేయడానికి సంబంధించిన అవకాశం జగన్ మోహన్ రెడ్డికి అక్కడ దొరుకుతుంది.. సేమ్ టైం కుటుంబంలో యూనిటీ సాధించడానికి సంబంధించిన అవకాశం ఉంటుంది.

వైయస్ విజయమ్మ గనుక అసెంబ్లీకి ఎన్నికయ్యి అసెంబ్లీకి కి వెళ్తే.. ఆమె నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే లంతా అసెంబ్లీలో కూర్చుంటారు. వాళ్ళంతా అసెంబ్లీలో కూర్చున్న పరిస్థితిలో వాళ్ళని కౌంటర్ చేయడానికి కూటమికి సంబంధించిన నేతలకు ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది.. కూటమికి సంబంధించిన నాయకులు ఎవరు కూడా ఆమెను కార్నర్ చేయడానికి కావచ్చు.. ఆయన ఆమె పైన విమర్శ చేయడానికి కావచ్చు.. ముందుకు వచ్చే అవకాశం ఏమాత్రం ఉండదు.. ఆమె అసెంబ్లీలో మాట్లాడడానికి ఆమె అసెంబ్లీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని రెప్రెసెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది.. ఇదంతా కూడా ఇక డిస్కషన్ స్టేజ్ లోనే ఆలోచనల స్థాయిలోనే ఉన్నట్లుగా మనకు సమాచారం.. ఇది వాస్తవ రూపం దాలుస్తుందా.. ఆ పరిస్థితి ఉంటుందా లేదా అనేది ఖచ్చితంగా ఆసక్తి కలిగిస్తోంది.

# చంద్రబాబు పై ఉన్న కేసులు అన్నీ సీబీఐకి అప్పగించండి..!

### హైకోర్టులో పిల్ వేసిన స్వర్ణాంధ్ర పత్రిక ఎడిటర్ బాల గంగాధర్ తిలక్.

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 06:
ముఖ్యమంత్రి చంద్రబాబు సహా పలువురు టీడీపీ నేతలు, వ్యాపారవేత్తలపై ఉన్న కేసులన్నీ సీబీఐ, ఈడీలకు అప్పగించేలా ఆదేశాలు జారీ చేయాలంటూ హైకోర్టులో ప్రజాప్రయోజనవ్యాజ్యం దాఖలైంది. స్వర్ణాంధ్ర పత్రిక ఎడిటర్ కొట్టి బాలగంగాధర్ తిలక్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, పొంగూరు నారాయణ, కింజారపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, వ్యాపారవేత్తలు లింగమనేని రమేశ్, వేమూరు హరికృష్ణ సహా మొత్తం 114 మందిని ప్రతివాదులుగా పేర్కొన్నారు. హోం శాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్తాను వ్యక్తిగత హోదాలో ప్రతివాదిగా పేర్కొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం, మద్యం కుంభకోణం, ఏపీ ఫైబర్ నెట్ కుంభకోణం, అసైన్డ్ భూముల కుంభకోణం, ఇసుకు కుంభకోణం, ఇన్నర్ రింగు రోడ్ అలైన్‌మెంట్‌లో అక్రమాలు తదితర స్కామ్‌లకు సంబంధించి దర్యాప్తు బాధ్యతలను సీబీఐ, ఈడీలకు అప్పగించాల్సిన అవసరం ఉందన్నారు. నిష్పాక్షిక, పారదర్శక, వేగవంతమైన దర్యాప్తు కోసం కేసులను సీబీఐ, ఈడీకి అప్పగించాలని అభిప్రాయపడ్డారు.

### ఫలితాలు వెలువడిన రోజునే..

"ఫలితాలు వెలువడిన రోజున డీజీపీగా, పోలీసు బలగాలకు అధిపతిగా ఉన్న హరీశ్ కుమార్ గుప్తా సీఐడీలోని ఆర్థిక నేరాల విభాగానికి తాళాలు వేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి, ఇతర టీడీపీ నేతలపై నమోదైన కేసులను దర్యాప్తు చేస్తున్న అధికారులకు ప్రవేశాన్ని నిరాకరించారు. చంద్రబాబు తదితరులు అధికారంలోకి వస్తున్నారని గ్రహించి, ఆయా కేసులను దర్యాప్తు చేస్తున్న అధికారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అంతేకాక, మధ్యాహ్నం 12.30 గంటలకు రహస్యంగా సాయుధులను అక్కడ మోహరించారు. కౌంటింగ్ జరుగుతుండగానే ఆర్థిక నేరాల విభాగం నుంచి అధికారులందరినీ వెళ్లిపోమ్మన్నారు. ఈ విషయాలన్నీ పత్రికల్లో వచ్చాయి. ఓ డీజీపీ ఈ విధంగా చేయడం చట్టవిరుద్ధం, ఏకపక్షం, దౌర్జన్యపూరితం" అని పిటిషనర్ తిలక్ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచీ డీజీపీ, సీఐడీ అదనపు డీజీ తదితరులందరూ కూడా ఈ కేసుల విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని తిలక్ వివరించారు. ఈ కేసుల్లో సీఐడీ, ఈడీ ఇప్పటివరకూ చేసిన దర్యాప్తును చంద్రబాబు, ఇతర నేతలకు అనుకూలంగా నీరు గార్చేలా వ్యవహరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో హైకోర్టు ఈ కేసుల దర్యాప్తును సీబీఐ, ఈడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన కోరారు. ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ అప్పటి ఎండీ హోదాలో డి. వాసుదేవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసిందని తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కక్ష సాధింపు చర్యల్లో భాగంగా వాసుదేవరెడ్డిపై కేసు నమోదు చేశారన్నారు. ఇసుక కుంభకోణంపై ఫిర్యాదు చేసినందుకు గనుల శాఖ అప్పటి డైరెక్టర్ జి.వెంకట రెడ్డిపై కక్ష తీర్చుకుంటున్నారన్నారు. తమపై ఫిర్యాదు చేసిన వారందరిపై చర్యలు తీసుకుంటామని రెడ్ బుక్ పేరిట పలువురు అధికారులను వేధిస్తున్నారని తెలిపారు. ఈ విషయాలన్నింటినీ పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోర్టును కోరారు.

# ఈ నెల 22 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు



**న్యూఢిల్లీ:జూలై 06, ఆంధ్ర ప్రగతి:**
కేంద్రంలో ఎన్డీయే 3.0 ప్రభుత్వం వచ్చాక మొదటిసారిగా పూర్తి స్థాయి పార్లమెంటు సమావేశాలు నిర్వహించనున్నారు. జులై 22 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. బడ్జెట్ సమావేశాలు ఆగస్టు 12 వరకు కొనసాగనున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు.నిర్మలా సీతారామన్ తాజాగా ఆర్బీఐ గవర్నర్ తో సమావేశమయ్యారు. బడ్జెట్ కేటాయింపుల అంశంపై చర్చించారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది ఏడోసారి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 7 జూలై 2024

# పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పేరును మార్చి వడ్డే ఓబన్న ప్రాజెక్టుగా నామకరణం చేయాలి.

**-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు వినతి పత్రం.**



ఆంధ్ర ప్రగతి విజయవాడ జులై 06: ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లశ్రీనివాస్ కి జాతీయ బీసీ సంక్షేమ , అభివృద్ధి సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు , రాష్ట్ర వడ్డెర సంఘ నాయకులు చల్లా ఇంద్రసేన, బత్తుల నాగేశ్వరరావు , నాగరాజు, దుర్గారావు మొదలగువారు కలిసి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పేరును మార్చి వడ్డే ఓబన్న ప్రాజెక్టుగా నామకరణం చేయాలని కోరారు . నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకాలో పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఉన్నది , నంద్యాల జిల్లా మొదటి తరం స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న ప్రాజెక్టుగా పేరు మార్చాలని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11వ తేదీన ప్రభుత్వం గుర్తించి జన్మదినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని పక్క రాష్ట్రమైన తెలంగాణలో ఆ రాష్ట్ర ప్రభుత్వమే అన్ని ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తున్నదని కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆయన జయంతిని ప్రభుత్వ లాంఛనాలతో చేయాలని జాతీయ బీసీ వెల్ఫేర్ మరియు అభివృద్ధి సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు , రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు చెల్లా ఇంద్రసేన , బత్తుల నాగేశ్వరరావు , నాగరాజు మొదలగువారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్నగారు రాయలసీమ రైతుల హక్కుల కోసం బ్రిటిష్ వారిని , బ్రిటిష్ వారు ప్రవేశపెట్టిన అధిక పన్నులను వ్యతిరేకంగా వలస పాలకులను బ్రిటిష్ దొరలను గడగడలాడించినటువంటి మొదటి తరం స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్నా, కావున ఇటువంటి మొదటి తరం స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం మన అందరి బాధ్యత , ముఖ్యంగా రాయలసీమ రైతులు , వారిని స్మరించుకునేలా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు వడ్డే ఒబన్న గారి పేరు పెట్టాలని రాష్ట్రంలోని ప్రజా సంఘాలు , రాజకీయ పార్టీలు , యువజన సంఘాలు , మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు అందరం కలిసి కోరుచున్నాము.

# మొక్కలు నాటి పర్యావరణాన్నీ కాపాడుకోవాలి

**-మంత్రి ఎన్ఎండి ఫరూక్**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 06: అడవుల సంరక్షణ, పచ్చదనం పెంపొదించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల ఎస్సార్బీసీ రోడ్డులో గల తోయిబా ఈద్గా వారి ఆధ్వర్యంలో సామూహిక మొక్కల నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొని హరిత హారంలో భాగంగా స్థానిక అధికారులతో మరియు ఈద్గా కమిటీ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ప్రజలు ప్రతి ఇంటిలో పొలాల గట్లపై మొక్కలు నాటాలని, కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. గ్రీనరీలో నంద్యాల నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతిఒక్కరూ హరిత హారంలో భాగస్వాములై మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వ లక్షానికి మించి మొక్కలు నాటి అందరిని ఆక్షర్యపరిచేలా మొక్కలను పెంచాలన్నారు. మొక్కల పెంపకమే కాదు వాటిని నీరు పోసి సంరక్షించాలని కోరారు. మొక్కలు పెంచడంతో వర్షాలు, పరిశుభ్రత, స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణం అందించినవాళ్లమవుతామన్నారు. మానవ జాతికి మొక్కలే ఆధారమన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ , అధికారులు , టిడిపి నాయకులు , ఈద్గా కమిటీ సభ్యులు , మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువ పూడిక తీయలేని స్థితిలో

**శిరివెళ్ల గ్రామపంచాయతీ.**



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జులై06: శిరివెళ్ల మండల కేంద్రంలోని చాంద్ పేట కాలనీలో దుర్గంధం విలియతాండవం చేస్తున్నది. చెత్త చెదారం వ్యర్థ పదార్థాల, పూడిక నిలువలతో దోమలు ఈగలు బ్యాక్టీరియా పంజా విసురుతున్నాయి. సిరివెళ్ల మండలంలోని పలు గ్రామాలలో గ్రామపంచాయతీలలో అధికారులు మరియు పాలకులు సీజన్ వ్యాధులపై ఉక్కు పాదం అంటూ మరియు కాలనీలలో శానిటేషన్ చేస్తున్నారు కానీ సిరివెళ్ల మండల కేంద్రంలో మురికి కాలువలలో పూడిక తీయకుండా శానిటేషన్ చేయకుండా కాలనీవాసులకు రోగాల బారిన వేస్తున్నారు. కాలనీ ప్రజలు తరచూ అనారోగ్యం పాలవుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులను, పాలకులను పలుమార్లు ప్రశ్నించినప్పటికీ చీమకుట్టినట్లయినా లేదని సదరు కాలనీవాసులు ముక్కున వేలు సుకుంటున్నారు. శిరివెళ్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే గాని మురికి కాలువ పుడిక వ్యర్థ పదార్థాలను తొలగించాలన్న కనీస బాధ్యత ఏమాత్రం లేదని కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తిరోగమనంలో

## మహానంది దేవస్థానం ఉద్యోగుల యూనియన్

ఆంధ్ర ప్రగతి మహానంది జులై 06: మహానంది దేవస్థానం ఉద్యోగుల యూనియన్ తిరోగమనలో పయనిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గత ఏడాది కంటే ముందు నుంచి ఆలయ ఉద్యోగులు మరియు అర్చకులు ఒక యూనియన్ గా ఏర్పడి కొన్ని నిర్ణయాత్మకమైన మార్పులు చేపట్టినట్లు తెలుస్తుంది. ఆలయంలో పనిచేసే ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ పాత బకాయిలకు సంబంధించి నిధులు విడుదల సమయంలో ఉద్యోగులు మరియు అర్చకులు ఒక నిర్ణయానికి వచ్చి కొంత భాగాన్ని ఆలయ అభివృద్ధికి మరికొంత భాగాన్ని ఉద్యోగుల సంక్షేమానికి / స్వంతానికి వినియోగించే విధంగా కొన్ని కారణాల వల్ల ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తుంది. కానీ





ఏమైందో కానీ 25 లక్షల రూపాయలు మొత్తం ఉద్యోగులు మరియు అర్చకులు నిలువ చేసుకొని దానిని వివిధ అవసరాల కోసం వినియోగించుకునే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. కానీ ఇటీవల ఆ ఒప్పందంతో సంబంధం లేదంటూ దానిని రద్దు చేసుకుంటామంటూ తాము ఒప్పందంలో భాగంగా సమకూర్చిన మొత్తాన్ని తమకు అప్పగించాలని కొందరు డిమాండ్ చేయడంతో పాటు ఎదురు తిరిగిన వారికి ఆలయ ఉద్యోగ సంక్షేమ నిధి నుండి తిరిగి చెల్లింపులు చేపట్టినట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిల్లో భాగంగా దేవస్థానం నుండి విడుదల అయిన నిధుల్లో భాగంగా యూనియన్ తరపున ఉద్యోగులు మరియు అర్చకులు ఒకసారి అమ్మవారికి బంగారు పుష్పాలను వితరణ చేయగా మరోసారి మరోసారి విడుదల అయిన పెండింగ్ బకాయిలకు సంబంధించి నిధులను నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి దాదాపు ఒక్కొక్క ఉద్యోగి 10 వేల రూపాయల చొప్పున వితరణ చేశారు. అనంతరం మరో విడత పాత బకాయిలు విడుదల కావడంతో ఆలయ ఉద్యోగుల సంక్షేమం కొరకు కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం కోసమని దాదాపు 25 లక్షల రూపాయలు ఆలయ ఉద్యోగుల సంక్షేమ నిధికి జమ.

# స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త**
**డోన్ పి.మహమ్మద్ రఫి**

**జులై 06 న భారత స్వాతంత్ర్య సమరయోధులు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్బంగా మరియు స్వాతంత్ర్య సమరయోధురాలు గూడూరి నాగరత్నమ్మ జయంతి సందర్బంగా విద్యార్థులకు ఆరోగ్యం,వాతావరణ కాలుష్యం పై అవగాహన సదస్సు**



ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 06:
డోన్ పట్టణంలోని నలంద హై స్కూల్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో నలంద హై స్కూల్ హెచ్ఎం బి. పురుషోత్తం నాయుడు అద్యక్షతన స్వాతంత్ర్య సమరయోధులు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మరియు స్వాతంత్ర్య సమరయోధురాలు గూడూరి నాగరత్నమ్మ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు వారిని స్మరించుకున్నారు.
ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ప్రశాంత్ కుమార్, టి శ్రీకాంత్, జి రామకృష్ణగౌడ్,యల్ రమేష్, విధ్యార్థులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా స్కూల్ హెచ్ నలంద హై స్కూల్ హెచ్ఎం బి పురుషోత్తం నాయుడు ఉపాధ్యాయుడు యల్ .రమేష్,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి, పేర్కొన్నారు.
1) శ్రీ జగ్జీవన్ రాం ఏప్రిల్ 5, 1908 న బీహార్ రాష్ట్రంలో జన్మించాడు. తల్లిదండ్రులు వసంతీదేవి, శోభీరామ్. ఈయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు.క్విట్ ఇండియా ఉద్యమంలో జగ్జీవన్‌రామ్ చురుగ్గా పాల్గొన్నారు. బీహార్‌లో గొప్ప ప్రజా ఉద్యమాన్ని నడిపాడు. జగ్జీవన్‌రామ్ ఈ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వ అణచివేతల్ని ఖండిస్తూ దేశ స్వాతంత్ర్య సాధనకోసం అనేక సభా, సమావేశాలు,ర్యాలీలను నిర్వహించాడు.స్వాతంత్ర్యం అనంతరం భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారు. జగ్జీవన్‌రామ్ గొప్ప రచయిత ఈయన హిందీలో, ఇంగ్లీషులో రచనలు చేశారు. (1)భారతదేశంలో కుం సవాళ్ళు (2) జీవన సరళి వ్యక్తిత్వ వికాసం అను రెండు విశిష్ట గ్రంథాలను జగ్జీవన్‌రామ్ రాశారు. ఆయన గొప్ప సమ్మోహన శక్తి గల వక్త. విస్తృత అధ్యయనశీలి. ఉజ్జయినిలోని విక్రమ విశ్వవిద్యాలయం జగ్జీవన్‌రామ్‌కి 'డాక్టర్ ఆఫ్ సైన్స్' గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ప్రజలు జగ్జీవన్‌రామ్ ను ప్రేమగా 'బాబూజీ' అని పిలిచేవారు.1986 జూల్కె 6వ తేదీన బాబూజీ భౌతికంగా మనను వీడారు. యావత్తు భారతజాతి ఘనంగా నివాళులర్పించింది.ఇలాంటి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి
కోరారు.
2) గూడూరి నాగరత్నం 1913 జూలై 6న యర్నగూడెంలో జన్మించారు.స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ పిలుపును అనుసరించి 1926-32 కాలంలో హరిజనోద్ధరణ, ఖద్దరు ప్రచారం వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలు నిర్వహించింది. 1932లో శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొని, 10 నెలల పాటు రాయవెల్లూరు, కన్ననూరు జైళ్ళలో కారాగార శిక్షను అనుభవించింది. ఆమె 1983 నవంబరు 3న మరణించింది. ఇలాంటి మహనీయులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి, నలంద హై స్కూల్ హెచ్ ఎం బి.పురుషోత్తమ నాయుడు కోరారు.

# ఇకనుండి ప్రజలకు ఇసుక ఫ్రీ..!

**-స్టాక్ పాయింట్ నుండి లోడింగ్, రవాణా చార్జీలు వినియోగదారుడే భరించాలి.**

**-ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 06:
ఈ నెల 8వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందని, స్టాక్ పాయింట్ నుండి లోడింగ్, రవాణా చార్జీలు వినియోగదారుడే భరించాల్సి ఉంటుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత ఇసుక విధానం అమలుపై అడిషనల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గనుల శాఖ ఏడి రామచంద్ర, నంద్యాల ఆర్డిఓ మల్లికార్జున రెడ్డి, డిటిసి శివారెడ్డి, కేసీ కెనాల్ ఈఈ తిరుమలేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే సోమవారం నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందని, ఈ మేరకు నిల్వ ఉన్న స్టాక్ పాయింట్ ల నుండి లోడింగ్, రవాణా చార్జీలు వినియోగదారుడే భరించాల్సి ఉంటుందన్నారు. నంద్యాల జిల్లాలో ప్రతిరోజు 5000 మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం ఉంటుందని, ఇసుక నిల్వలు, స్టాక్ పాయింట్ లు జిల్లాలో లేని కారణంగా సమీప జిల్లాలైన కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలోని స్టాక్ పాయింట్ ల నుండి రవాణా చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని గుడి కంబాలి స్టాక్ పాయింట్, కడప జిల్లా కొండాపురం మండలంలోని కే. వెంకటాపురం పి అనంతపురం, సిద్ధవటం మండలంలోని జ్యోతి, విఎన్ పల్లి మండలంలోని ఎర్రబల్లి స్టాక్ పాయింట్ ల నుండి ఉచిత ఇసుకను వినియోగదారులు రవాణా చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఉచిత ఇసుక నిల్వల స్టాక్ పాయింట్లపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.స్టాక్ పాయింట్లు వద్ద వినియోగదారుడు ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్లతో వెళ్లి ఇసుక త్రవ్వటానికి, లోడింగ్ కు ప్రతి మెట్రిక్ టన్నుకు రు. 335/- ప్రకారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతి వినియోగదారునికి 20 మెట్రిక్ టన్నుల వరకు ఇసుక తీసుకోవచ్చన్నారు. డిజిఎం పోర్టల్ లో లాగిన్ అయితే స్టాక్ పాయింట్ లలో ఉన్న ఇసుక నిలువలు వినియోగదారులకు కనిపిస్తాయన్నారు. ఇసుక తరలించే వాహనాలకు మాన్యువల్ పర్మిట్ లను తనిఖీ చేయాలని పోలీసు అధికారులను సూచించారు. జిల్లా నుండి అక్రమంగా తరలించే మట్టి, ఇసుక రవాణాలపై పోలీసు, రెవెన్యూ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లపై తనిఖీలు నిర్వహించాలని ఆర్డిఓను ఆదేశించారు. స్టాక్ పాయింట్ దగ్గర డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించి ఇసుక రవాణా చేసుకోవాలన్నారు. జిల్లాలోని వినియోగదారులకు ఇసుక లభ్యతపై ఎలాంటి సమస్యలు లేకుండా మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది

## ఎమ్మెల్యే జయసూరి.



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జులై 06:
పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం మహిళను అవమాణించిన వైసీపీ కో - అప్షన్ సభ్యుడు శ్రీనివాసరెడ్డిని ఎన్నికల ముందు టీడీపీలో చేర్చుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలో చైర్మన్ తో పాటు 20 మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరితే అది పెద్ద నేరమైనట్లు అవాకులు, చావాకులు మాట్లాడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి %ణతీ%. కాకరవాడ చిన్న వెంకటస్వామి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ అబ్దుల్ సుకుమార్, బి. సి సెల్ మహిళా అధ్యక్షురాలు శైలజాలు అన్నారు. శనివారం ఆర్టీసీబస్టాండ్ ఎదురుగా ఉన్న టీడీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగే దొంగ అన్నట్లుంది ఎమ్మెల్యే జయసూర్య మాటలు ఉన్నాయని వారు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరుతున్నారని, అందులో భాగంగానే నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారని, నీ చేతగానితనం కప్పి పుచ్చుకునేందుకు బైరెడ్డి పై ఆరోపణలు చేయడం మంచిదికాదని నీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిర్యాదు చేస్తున్నామని వారు వివరించారు. ఇటీవల తాము అమరావతి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిపార్లమెంట్ టీడీపీ ఇంచార్జినీ అంటూ మాంద్ర శివానందరెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని చెప్పగా %వీూ% లుగా గెలిచాం, ఇంకా పార్లమెంట్ ఇంచార్జిలేంటని ప్రశ్నించారని, ఆ పదవులు ఎన్నికల తర్వాత రద్దు అయ్యాయాని ముఖ్యమంత్రి చెప్పారని వారు వివరించారు. హుందాగా ఎమ్మెల్యే పదవికి గౌరవం తేవాలని, ఎమ్మెల్యే పదవికి మచ్చ తీసుకురావద్దని ఎమ్మెల్యే జయసూర్యకు వారు హితవు పలికారు. మరో సారి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిపై నోరు పారేసుకుంటే ఎమ్మెల్యే అని చూడకుండా తగిన బుద్ధిచెబుతామని టీడీపీ నాయకులు ఎమ్మెల్యే జయ సూర్యను హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ముజిపర్ రహేమాన్, అబ్దుల్లా, జనార్ధన్ నాయుడు, యస్వంత్, దళిత నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 06:
తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఒక కోటి 50 లక్షల మంది వ్యవసాయ కూలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం నాడు నంద్యాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బ్రదర్స్ సమావేశం ఎస్ బాలయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 20 కోట్ల మంది వ్యవసాయ కూలీలు ఎక్కడ కష్టంపై ఆధారపడి జీవిస్తున్నారు ప్రతి ఎన్నికల్లోను వారికి కొన్ని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారు. వ్యవసాయ కూలీలకు ఇంతవరకు చట్టాలు కానీ హక్కులు కానీ లేవు కేరళ రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వం కార్మికులకు ఉద్యోగులకు ఉన్న చట్టాల లాగా వ్యవసాయ కూలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి హక్కులను కల్పించి ఆదుకుంటుంది చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని అన్ని విధాల ఆదుకుంటామని వాగ్దానం చేశారు ఇది హర్షించదగ్గ, ఆహ్వానించదగ్గ విషయం అని అన్నారు కానీఅధికారంలోకి వచ్చాక ఇంతవరకు వాటిపైన ఎలాంటి ప్రకటన చేయలేదు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వ్యవసాయ కూలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈనెల 10వ తేదీన విజయవాడలో కేరళ రాష్ట్రం మాదిరి వ్యవసాయ కూలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని మేధావులు ప్రజాసంఘాలు తో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు కార్మికులకు ఉద్యోగులకు చట్టాలు ఉన్నట్లు వెంటనే వ్యవసాయ కూలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని నంద్యాల జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు ఎస్ బాలయ్య ఎం నరసింహ నాయక్ ఎం డేవిడ్ పి పకీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో చంద్రబాబుకు షర్మిల కొమ్ము కాశారా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 05:
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిలకు వ్యతిరేకంగా పార్టీలో వార్ కొనసాగుతోంది. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత పార్టీలో విభేదాలు భగ్గుమన్నాయి. షర్మిలకు వ్యతిరేకంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ హైకమాండ్‌కు ఫిర్యాదులు చేశారు. ఈ ఇద్దరు మహిళా నేతల్లో షర్మిల అప్పటికపుడు తెలంగాణ రాజకీయాలకు గుడ్ బై చెప్పి ఆంధ్రాకు వచ్చి, ఉన్న ఫళాన పీసీసీ పీఠం అధిరోహిస్తే, సుంకర పద్మశ్రీ చాలా కాలంగా పార్టీలో పనిచేస్తూ రాహుల్ గాంధీతో సహా ఏఐసీసీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. వీరిద్దరి మధ్య ఇపుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఇద్దరి మధ్య విబేధాలు పతాక స్థాయికి చేరాయి.. సొంత అజెండాల కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ను షర్మిలా నిలువునా ముంచారంటూ పద్మశ్రీ చేస్తున్న ఆరోపణలు పార్టీలో హాట్ టాపిక్ గా మారాయి. ఈ నేపథ్యంలో పార్టీలోని అన్ని కమిటీలనూ, కార్యవర్గాన్ని రద్దు చేస్తూ షర్మిల తీసుకున్న నిర్ణయం సంచలన కలిగించింది. అంతేకాకుండా, కార్యవర్గంలో తన వ్యతిరేకవర్గం పార్టీ కార్యాలయంలోకి రాకుండా గదులకు తాళాలు వేయించడం కూడా పీసీసీలో చర్చనీయాంశంగా మారింది. గతంలో పీసీసీ అధ్యక్షులుగా పనిచేసేన హేమాహేమీల వంటి నాయకులు కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదనీ, షర్మిల నిరంకుశ వైఖరికీ, అహంభావ ధోరణికి ఇది నిదర్శనమని షర్మిల వ్యతిరేకులు చెబుతున్నారు. పార్టీ కమిటీలను రద్దు చేసే అధికారం షర్మిలకు లేదన్న సంగతిని వారు హైకమాండ్ దృష్టికి తీసుకెళ్ళారు. షర్మిల నిర్ణయంపై వారు కూడా విస్మయం వ్యక్తం చేసినట్టు షర్మిల వ్యతిరేక వర్గం చెబుతోంది. పార్టీ కమిటీలను రద్దు చేసే అధికారం ఏఐసీసీ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి, ఏఐసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్, ఏఐసీసీ అధ్యక్షుడికి మాత్రమే ఉండగా షర్మిల ఎలా నిర్ణయం తీసుకుంటారన పద్మశ్రీ వర్గం ప్రశ్నిస్తోంది. కేసీ వేణుగోపాల్ ను కలిసి షర్మిలపై ఫిర్యాదు చేస్తున్న పద్మశ్రీ, రాకేష్ రెడ్డి తదితరులు
ఇదే విషయాన్ని ఢిల్లీలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. పద్మశ్రీతో పాటు రాకేష్ రెడ్డి తదితరులు వేణుగోపాల్ ను కలిసి ఏపీలో షర్మిల అవలంబిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా పార్టీ కమిటీలనూ, కార్యవర్గాన్ని రద్దు చేసే అధికారం షర్మిలకు లేదనీ, ఈ విషయమై వివరణ కోరతామని వేణుగోపాల్ చెప్పినట్టు సమాచారం.
షర్మిలతో పాటు ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ పై కూడా పద్మశ్రీ, రాకేష్ రెడ్డి తదితరులు ఏఐసీసీ పెద్దలను కలిసి ఆరోపణలు చేశారు. ఇద్దరు కలిసి కుమ్మక్కయి పార్టీని నిలువునా ముంచారు. డబ్బులు తీసుకుని అనామకులకు టిక్కట్లిచ్చారు. లోపాయికారీగా ఎన్డీఏ కూటమితో కుమ్మక్కయ్యారు. పార్టీ అభ్యర్థుల ఎన్నికల ఖర్చు కోసం అధిష్టానం డబ్బులు పంపించగా ఒక్క పైసా కూడా షర్మిల ఇవ్వలేదన్నది వారు చేస్తున్నవ ప్రధాన ఆరోపణ. అంతేకాదు, ఎన్నికల్లో తన చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్యపై మాత్రమే ప్రచారం చేస్తూ సొంత అజెండా కోసం పార్టీని వాడుకున్నారనీ, రాష్ట్రంలో అవసరమైన చోట ఎక్కడా పర్యటించకుండా పార్టీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లకుండా కూటమికి లబ్ది చేకూర్చారని, షర్మిల ఒంటెద్దు పోకడకు మాణిక్యం ఠాకూర్ కూడా మద్దతిచ్చారని పద్మశ్రీ వర్గం తీవ్రంగా ఆరోపిస్తోంది.
తమ నాయకురాలిపై ఆరోపణలు సంధిస్తున్న వారికి పార్టీలో అంత సీను లేదని షర్మిల వర్గం అంటోంది. పట్టుమని పది ఓట్లు కూడా తీసుకురాలేని వారంతా షర్మిలపై ఆరోపణలు చేస్తున్నారనీ, వారికంత విలువ ఇవ్వాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ఏఐసీసీ మార్గదర్శకాల మేరకే పార్టీ అభ్యర్థులను ఎంపిక చేశారు.. దీనిలో షర్మిల ప్రమేయం ఏమీ లేదు. దీంతో పాటు మిగతా ఆరోపణల్లోనూ పస లేదు. షర్మిల వచ్చిన తరువాతే ఏపీలో కాంగ్రెస్ కు మళ్లీ ఉనికి వచ్చిందని అంటున్నారు. షర్మిలపై చేస్తున్న ఆరోపణలపై సంజాయిషీ ఇవ్వాల్సిందిగా పద్మశ్రీ, రాకేష్ రెడ్డి లకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. దీనిపై పద్మశ్రీ, రాకేష్ రెడ్డిలు ధీటుగా సమాధానం చెప్పారు. గత నెల జూన్ 20న పార్టీలోని అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్టు షర్మిల ప్రకటించారు.. పార్టీ కమిటీలను రద్దు చేసిన తరువాత క్రమశిక్షణ కమిటీ కూడా రద్దవుతుంది కదా, రద్దయిన క్రమశిక్షణా కమిటీకి నోటీసులు పంపించే అధికారం ఎక్కడుంది? అని వారు ప్రశ్నించారు. అసలు షర్మిలకు పార్టీ కార్యవర్గాన్ని, కమిటీలను రద్దు చేసే అధికారం ఉందో, లేదో తేల్చాలని పద్మశ్రీ, రాకేష్ రెడ్డిలు డిమాండ్ చేశారు. దీంతో క్రమశిక్షణా కమిటీ ఆలోచనలో పడినట్టు సమాచారం. దీనిపై ఏఐసీసీ నుంచి పూర్తి స్పష్టత వచ్చేంతవరకు పీసీసీలో గొడవలు రోజురోజుకు మరింత పెరిగే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.
పీసీసీ విబేధాలు రచ్చకెక్కిన వేళ షర్మిల, పద్మశ్రీలు ఏఐసీసీ పెద్దలను కలిసే పనిలో బిజీగా ఉన్నారు. షర్మిల ఏపీలోకి ఎంట్రీ ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టటంలో కీలక భూమిక పోషించిన కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ ను ఇటీవల షర్మిల కలిశారు. విజయవాడలో నిర్వహించనున్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోనూ భేటీ అయ్యారు. కొన్ని రోజుల ముందే ఢిల్లీ వెళ్లి ఏసీసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు సోనియా, రాహుల్ ను కూడా కలిసి ఏపీలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మరో వైపు సుంకర పద్మశ్రీ కూడా ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసి ఏపీలో పార్టీ పరిస్థితి గురించి సూచన ప్రాయంగా వెల్లడించినట్టు సమాచారం. బెంగుళూరులో శివకుమార్ తోనూ భేటీ అయి పార్టీ కార్యవర్గాన్ని రద్దు చేస్తూ షర్మిల తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలపై చర్చించినట్టు తెలిసింది. మొత్తానికి, ఏపీ కాంగ్రెస్‌లో ముసలం మొదలైంది. పార్టీ ఆఫీసులో ఒక వర్గానికి చెందిన గదులకు తాళాలు వేసే వరకూ పరిస్థితి వెళ్ళింది. కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలు రంగంలోకి దిగితే కానీ ఇది సద్దుమణిగేలా కనిపించడం లేదు.

# పొద్దుటూరు అటవీ ప్రాంతంలో 53ఎర్రచందనం దుంగలు స్వాధీనం.

**-మోటారు సైకిల్ తో పాటు ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు**




ఆంధ్ర ప్రగతి పొద్దుటూరు జూలై 06:
కడప జిల్లా ఖాజీపేట మండలంలోని పొద్దుటూరు అటవీ ప్రాంతంలో శనివారం 53ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక మోటారు సైకిల్ తో సహా ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో కడప సబ్ కంట్రోల్ కు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్ టీమ్ శుక్రవారం రాత్రి పొద్దుటూరు రేంజి లోని ఖాజీపేట ఫారెస్టు డివిజన్ నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరు శనివారం తెల్లవారు జామున నాగసానిపల్లి రేంజిలోని పోతభక్తునిబావి ప్రాంతం చేరుకునే సరికి కొందరు వ్యక్తులు మోటారు సైకిల్ తో అనుమానాస్పదంగా కనిపించారు. వీరిని సమీపించే సరికి వీరు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్సు పోలీసులు ముగ్గురిని పట్టుకోగలిగారు. వీరిని విచారించగా కొన్ని ఎర్రచందనం దుంగలను కూలీల ద్వారా సేకరించామని, వాటిని రవాణా చేయడానికి సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. దుంగలు దాచి ఉంచిన ప్రదేశంలో చూడగా, అక్కడ 53ఎర్రచందనం దుంగలు కనిపించాయి.

# ఎరువులు,పురుగుల దుకాణంలో తనిఖీలు.



ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 06:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని గఫారియా పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యేక తనిఖీ బృందం సభ్యులు డిడిఏ సుబ్రహ్మణ్యం, విజిలెన్స్ సిఐ సునీల్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం స్టాకు రిజిస్టర్లు, బిల్ బుక్కులు, గ్రౌండ్ బ్యాలెన్స్ ను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతి ఉన్న ఎరువులు,పురుగు మందులను మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. ధరల పట్టికలో ఎరువులు, పురుగుమందుల వివరాలను ఎప్పటికప్పుడు చూపించాలన్నారు. సరైన ధ్రువపత్రాలు లేనందున రూ.3,4,619 రూపాయల విలువచేసే,బయో ఉత్పత్తుల అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. స్టాకు రిజిస్టర్లు సక్రమంగా మెయింటెయిన్ చేయనందున, రూ.3,24,199 రూపాయల విలువచేసే రసాయన పురుగుమందుల అమ్మకాలను, నిలుపు వేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలో టెక్నికల్ ఏవో కళ్యాణ్ కుమార్, ఆయుబ్ భాషా, మహానంది ఏవో నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# నీట్ 2024 పరీక్షను తక్షణమే రద్దు చేయాలి.

**-30 లక్షల కుంభకోణం జరిగినా కూడా అవినీతి జరగలేదని చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం వైఖరి తీరు మార్చుకోవాలి.**

**-కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే భర్త్ రఫ్ చేయాలి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 06:
నీట్ 2024 పరీక్షలో అవకతవకలు జరిగాయని నీ పరీక్ష పేపర్ లీకేజీ లో లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని వెంటనే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ )నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్, రాంబాబు లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సెంటర్లో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షలో జరిగిన ఆవకతవకలపై ఇంతవరకు స్పందించకపోవడం చాలా దారుణమని తెలిపారు ఒకవైపు విద్యార్థులే 30 లక్షల కుంభకోణం జరిగిందని స్పష్టంగా చెబుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం అవకతవకలే జరగలేదని సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేయడం దుర్మార్గమని తెలిపారు దేశవ్యాప్తంగా సామాన్య విద్యార్థులు 25 లక్షల మంది నీట్ పరీక్ష రాస్తే వారి కడుపు కొట్టి 30 లక్షలకు పరీక్ష పేపర్ ను అమ్ముకున్న దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నీట్ పరీక్ష నిర్వహించడంలో విఫలం చెందిన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని మరియు రాష్ట్రంలోనే ఎంబీబీఎస్ సీట్లను భర్తీ చేయాలని కోరారు దేశవ్యాప్తంగా జులై 4వ తేదీన నీట్ పై పార్లమెంట్ లో చర్చించాలని విద్యాసంస్థల బంద్ నిర్వహించిన ఇంతవరకు ప్రధానమంత్రి,కేంద్ర విద్యా శాఖ మంత్రి స్పందించకపోవడం హేయమైనా చర్యని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడుతున్న కూడా కేంద్ర ప్రభుత్వం వైఖరి తీరులో మార్పు లేదని ఇదిలా ఉంటే రాబోయే రోజులలో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి విద్యార్థులు అందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాము కేంద్ర ప్రభుత్వం వెంటనే నీటి పరీక్ష పై విచారణ కమిటీని నియమించి నీట్ పరీక్షను రద్దు చేయాలని ఎగ్జామ్ రాసిన 25 లక్షల మంది విద్యార్థులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని పీ డీ ఎస్ యూ గా కోరుతున్నాం.